మంగళవారం 08-10-2024

# ముందడుగు

దినపత్రిక

సంపుటి: 1, సంచిక: 479 పేజీలు: 4 | ₹6

EPAPER.MUNDADUGU.COM

SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD | KARIMNAGAR | WARANGAL | JAGITYAL | KHAMMAM | NALGONDA | MAHABOOBNAGAR | NIZAMABAD

మీ ప్రాంతంలో జరిగే ఏలాంటి సమస్య ఐనా ముందడుగు దృష్టికి తీసుకురండి.. సమస్య పరిష్కారానికి ప్రయత్నం చేద్దాం. మీ ప్రాంతంలో మీరు ముందడుగు పౌర పాత్రికేయుడిగా పనిచెయోచ్చు.. మీ సమస్యలపై స్పందించండి..

Mundadugu whatsapp:
9491114616
email: mundadugu111@gmail.com




ప్రత్యేక యాప్ తీసుకొస్తున్న హైడ్రా

మిగతా 2లో



బతుకమ్మ, దసరాకు 6304 ప్రత్యేక బస్సులు

మిగతా 3లో



భారత్ సరిహద్దుల్లో చైనా డ్రోన్లు

మిగతా 4లో



ముందడుగు సెల్ఫీ కాంటెస్ట్

మిగతా 5లో

## మన బంధం శతాబ్దాల నాటిది

### మీకు ఆపద వస్తే ముందే ఆదుకుంటాం

### భారత్‌లో పర్యటిస్తున్న మాల్దీవుల అధ్యక్షుడు


### మోడీ, ముయిజ్జు ద్వైపాక్షిక చర్చలు



**ముందడుగు జాతీయం:**

ద్వీప దేశానికి కష్టమొస్తే.. ఆదుకునే విషయంలో ముందుండే తొలి దేశం భారత్ అని మాల్దీవులతో భారత్‌కున్న చిరకాల స్నేహం గురించి ప్రధాని మోడీ గుర్తు చేశారు. దానిని నిర్ధరించేలా కొవిడ్ వ్యాక్సిన్ల సరఫరా, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు సహాయం చేయడం గురించి ప్రస్తావించారు. మాల్దీవుల్లో రూపే కార్డుతో పేమెంట్ సేవలు ప్రారంభించి, తొలి లావాదేవీని మోడీ, ముయిజ్జు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా

మిగతా 2లో



తుదిదశకు చేరుకున్న

## మావోయిస్టు తీవ్రవాదం

### 13 వేల మందికి పైగా ఆయుధాలు వదిలారు

### ఛత్తీస్‌గఢ్ విజయం అందరికీ ప్రేరణ

### కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా

**ముందడుగు జాతీయం:**

దేశంలో మావోయిస్టు తీవ్రవాదం తుదిదశకు చేరుకుందని మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాలపై కేంద్రం దృష్టిపెట్టినట్లు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా తెలిపారు. అమిత్ షా అధ్యక్షతన మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాల సీఎంల సదస్సు ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో ప్రారంభమైంది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మావోయిస్టు తీవ్రవాదం అంతం కోసం అన్ని రాష్ట్రాలు సహకరించాలంటూ పిలుపునిచ్చారు.

మిగతా 2లో

## నగరంలో పురాతన మురుగుశుద్ధి వ్యవస్థ

### ప్రత్యేక ప్రాజెక్టుగా గుర్తించి నిధులివ్వండి

### కేంద్రమంత్రి ఖట్టర్‌కు రేవంత్ రెడ్డి విజ్ఞప్తి

02





## నాగార్జున వాంగ్మూలాన్ని నమోదు చేయండి

### పరువునష్టంపై నాంపల్లి కోర్టు విచారణ

**ముందడుగు హైదరాబాద్:**

తెలంగాణ మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలపై సినీ నటుడు నాగార్జున వేసిన క్రిమినల్ పరువునష్టం దావాపై నాంపల్లి కోర్టు విచారణ చేపట్టింది. నాగార్జున తరఫు న్యాయవాది వాదనలు వినిపించారు. ఈ అంశంలో

మిగతా 2లో

ముందడుగు
మంగళవారం,
08-10-2024,
హైదరాబాద్

# మన బంధం శతాబ్దాల నాటిది

(మొదటిపేజీ తరువాయి)

వీక్షించారు. "ముందుగా ముయిజ్జు, మాల్దీవుల ప్రతినిధి బృందానికి నా ఆహ్వానం. మన బంధం శతాబ్దాల నాటిది. భారత్.. మాల్దీవులకు అతి దగ్గరి పొరుగు దేశం, సన్నిహిత మిత్ర దేశం. మా నైబర్‌హుడ్ పాలసీ, సాగర్ విజన్‌లో మాల్దీవులది కీలక స్థానం. ఈ దేశం కోసం స్పందించే దేశాల్లో భారత్ ఎల్లప్పుడూ ముందుంటుంది. ఒక పొరుగు దేశంగా ఎల్లప్పుడూ మా బాధ్యతలు పూర్తిగా నిర్వహించాం. మన సహకారానికి వ్యూహాత్మక దిశానిర్దేశం చేసేలా అడుగులు వేస్తున్నాం. మాల్దీవుల ప్రజల ప్రాధాన్యాలకు మేం ఎంతో విలువిస్తాం. ఈ క్రమంలోనే ట్రెజరీ బిల్లుల విషయంలో ఉపశమనం కల్పించాం. మీ అవసరాలకు అనుగుణంగా.. 400 మిలియన్ల డాలర్ల, 3 వేల కోట్ల రూపాయల కరెన్సీ స్వాప్ అగ్రిమెంట్‌పై సంతకం చేశాం" అని మోదీ వెల్లడించారు. ఒక ఎయిర్ పోర్టు ప్రారంభించామని, 700 హౌసింగ్ యూనిట్స్‌ను నిర్మించి ఇచ్చామని చెప్పారు. పోర్టు నిర్మాణానికి మద్దతు ఇవ్వాలనే ప్రణాళికలు ఉన్నాయని చెప్పారు. అద్దు, బెంగళూరులో దౌత్య కార్యాలయాల ఏర్పాటుపై ఈ ఇద్దరు నేతలు చర్చించారు.

# నగరంలో పురాతన మురుగుశుద్ధి వ్యవస్థ

## ప్రత్యేక ప్రాజెక్టుగా గుర్తించి నిధులివ్వండి.. కేంద్రమంత్రి ఖట్టర్‌కు రేవంత్ రెడ్డి విజ్ఞప్తి

ముందడుగు ఢిల్లీ:

హైదరాబాద్ సమగ్ర సీవరేజీ మాస్టర్ ప్లాన్‌ను(సీఎస్ఎంపీ) అమృత్ 2.0లో చేర్చాలని లేదా ప్రత్యేక ప్రాజెక్టుగా చేపట్టాలని కేంద్ర పట్టణాభివృద్ధి, గృహనిర్మాణ శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

ఢిల్లీలో కేంద్ర మంత్రి ఖట్టర్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం కలిశారు. చారిత్రక హైదరాబాద్ నగరంలో పురాతన మురుగుశుద్ధి వ్యవస్థనే ఉందని, అది ప్రస్తుత అవసరాలకు తగినట్లుగా లేదని కేంద్ర మంత్రికి సీఎం వివరించారు. హైదరాబాద్ సమీప పురపాలక సంఘాల్లోనూ సరైన మురుగునీటి పారుదల వ్యవస్థ లేదని కేంద్ర మంత్రి దృష్టికి ఆయన తీసుకెళ్లారు. హైదరాబాద్‌లో ప్రజల జీవన ప్రమాణాలు ప్రపంచ స్థాయి నగరంలో మాదిరి ఉండాలంటే నగరంతో పాటు సమీప మున్సిపాలిటీల్లో 100 శాతం ద్రవ వ్యర్థాల శుద్ధి చేయాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రి ఖట్టర్‌కు వివరించారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌తో పాటు సమీప 27 పురపాలక సంఘాలతో కలుపుకొని కలిపి 7,444 కి.మీ.మేర రూ.17,212.69 కోట్లతో సీఎస్ఎంపీకి డీపీఆర్ రూపొందించినట్లు ఖట్టర్‌కు సీఎం తెలిపారు. ఆ డీపీఆర్‌ను కేంద్ర మంత్రి ఖట్టర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందజేశారు. సీఎస్ఎంపీని అమృత్ 2.0లో చేర్చి ఆర్థిక సహాయం చేయడం లేదా ప్రత్యేక ప్రాజెక్టుగా గుర్తించి నిధులివ్వాలని కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రి కోరారు.

# తుదిదశకు చేరుకున్న మావోయిస్టు తీవ్రవాదం

(మొదటిపేజీ తరువాయి)

"దేశంలో మావోయిస్టు తీవ్రవాదం తుదిదశకు చేరింది. మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాలపై కేంద్ర ప్రభుత్వం దృష్టిపెట్టింది. ఇప్పటివరకు 13 వేల మందికి పైగా మావోయిస్టులు ఆయుధాలు వదిలేశారు. 2024లో 202 మంది మావోయిస్టులు మృతిచెందగా.. 723 మంది లొంగిపోయారు. భవిష్యత్తులో మరింత స్ఫూర్తితో ఒకే లక్ష్యంతో ముందుకెళ్లాలి. ఛత్తీస్‌గఢ్ విజయం అందరికీ ప్రేరణగా నిలుస్తోంది. అక్కడ కొందరు మావోయిస్టులు లొంగిపోయారు" అని అమిత్ షా పేర్కొన్నారు.

మావోయిస్టు రహితంగా మార్చేందుకు అన్ని రాష్ట్రాలు సహకరించాలని షా పిలుపునిచ్చారు. ఈసందర్భంగా ఛత్తీస్‌గఢ్ సీఎం, డీజీపీని ఆయన అభినందించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాల ప్రయోజనాలు ప్రజలకు చేరవేయడమే లక్ష్యంగా పెట్టుకున్నామని పేర్కొన్నారు. పదేళ్లలో మోదీ సర్కార్ చేసిన అభివృద్ధి గురించి వివరించారు. "పదేళ్లలో 11,500 కిలోమీటర్ల మేర రోడ్ నెట్‌వర్క్‌తో పాటు 15,300 సెల్‌ఫోన్ టవర్లను ఏర్పాటుచేశాం. 165 ఏకలవ్య ఆదర్శ పాఠశాలలు ఏర్పాటుచేశాం. గతంలో హింసాత్మక ఘటనలు 16,400కు పైగా జరిగాయి. ప్రస్తుతం ఇలాంటి ఘటనలు 7,700లకు తగ్గాయి" అని వెల్లడించారు.

# నాగార్జున వాంగ్మూలాన్ని నమోదు చేయండి

## పరువునష్టంపై నాంపల్లి కోర్టు విచారణ

(మొదటిపేజీ తరువాయి)

మంగళవారం నాగార్జున వాంగ్మూలాన్ని రికార్డు చేయాలని కోర్టు పేర్కొంది. నాగార్జునతో పాటు సాక్షుల వాంగ్మూలాలను నమోదు చేయాలని ఆయన తరపు న్యాయవాది కోర్టును కోరారు. తదుపరి విచారణను కోర్టు మంగళవారానికి వాయిదా వేసింది.

"మా కుటుంబంపై మంత్రి సురేఖ రాజకీయ దురుద్దేశంతో నిరాధార వ్యాఖ్యలు చేశారు. వాటివల్ల మా కుటుంబంపై ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు వెళ్లాయి. నిజానిజాలు తెలుసుకోకుండా పరువుకు నష్టం కలిగించేలా వ్యాఖ్యలు చేసిన ఆమెపై చర్యలు తీసుకోవాలి" అని నాగార్జున గత గురువారం నాంపల్లి కోర్టులో క్రిమినల్ పరువునష్టం దావా వేసిన విషయం తెలిసిందే.



# ప్రత్యేక యాప్ తీసుకొస్తున్న హైడ్రా

## ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదులు స్వీకరణ

## ఆక్రమణలు తెలిసేలా పటిష్ఠ వ్యవస్థ ఏర్పాటు

## హైడ్రా కమిషనర్ రంగనాథ్ సమీక్ష

ముందడుగు హైదరాబాద్:

ఆక్రమణలకు ఆస్కారం లేకుండా హైడ్రా ఓ ప్రత్యేక యాప్‌ను తీసుకొస్తోంది. అందులోనే ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించేందుకు అవకాశం కల్పించారు. దీని గురించి అధికారులకు హైడ్రా కమిషనర్ రంగనాథ్ వివరించారు. హైదరాబాద్‌లో ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లు గుర్తించేందుకు ఇరిగేషన్, రెవెన్యూ, నేషనల్ రిమోట్ సెన్సింగ్ ఏజెన్సీ, స్టేట్ రిమోట్ సెన్సింగ్ సెంటర్, సర్వే ఆఫ్ ఇండియా అధికారులతో హైడ్రా కమిషనర్ రంగనాథ్ సమీక్ష నిర్వహించారు. చెరువులు, ప్రభుత్వ స్థలాలు ఆక్రమణకు గురికాకుండా తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు.

ఆక్రమణలు ఎక్కడ జరిగినా క్షణాల్లో హైడ్రాకు తెలిసేలా పటిష్ఠ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నట్లు రంగనాథ్ తెలిపారు. చెరువుల పరిరక్షణతోపాటు వాటికి పూర్వవైభవం తీసుకొచ్చేలా హైడ్రా కృషి చేస్తోందని చెప్పారు. ఆక్రమణల తొలగింపు తర్వాత వ్యర్థాలను పూర్తి స్థాయిలో తొలగించాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. తొలిదశలో ఎర్రకుంట, కూకట్‌పల్లి నల్ల చెరువులో పనులు ప్రారంభించాలని నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు.




## 'పెప్పా పిగ్స్ ఎడ్వెంచర్'తో హైదరాబాద్‌లో
# ఉత్తేజకరమైన ప్రయాణం

ముందడుగు హైదరాబాద్:

పెప్పా పిగ్‌తో కలిసి హాస్యం, స్నేహం మరియు వినోదంతో మరపురాని సాహసయాత్ర చేసేందుకు సిద్ధంగా ఉండండి! బుక్‌మైషో లైవ్ ఎంటర్‌టైన్‌మెంట్ ఎక్స్‌పీరియన్స్‌కు చెందిన బుక్‌మైషో లైవ్ నిర్మించి, ప్రమోట్ చేస్తున్న సరికొత్త లైవ్ స్టేజ్ షో 'పెప్పా పిగ్స్ ఎడ్వెంచర్'ను ప్రదర్శించేందుకు ప్రముఖ టాయ్ అండ్ గేమ్ కంపెనీ హస్బ్రో, ఇంటర్నేషనల్ కంపెనీ నుంచి అనుమతి పొందింది.

కోటక్ క్రెడిట్ కార్డ్ వినియోగదారుల కోసం ప్రత్యేకమైన ప్రీ సేల్ టిక్కెట్‌ల ప్రీ సేల్ అక్టోబరు 8, 2024 మధ్యాహ్నం 12 నుంచి BookMyShow లో ప్రారంభమవుతుంది. కోటక్ వైట్ మరియు వైట్ రిజర్వ్ క్రెడిట్ కార్డ్ హోల్డర్ల కోసం అధిక డిమాండ్ కలిగిన ఈ షోకు టిక్కెట్‌లకు మొదటి యాక్సెస్‌ను ప్రత్యేక ఆఫర్లతో అందిస్తోంది. 'పెప్పా పిగ్స్ ఎడ్వెంచర్' టిక్కెట్‌ల సాధారణ ఆన్‌సేల్ అక్టోబరు 10, 2024 మధ్యాహ్నం 1 నుంచి ప్రత్యేకంగా భారత దేశంలోని ప్రముఖ మనోరంజన గమ్యస్థానం BookMyShow లో ప్రారంభమవుతుంది. ప్రీసేల్, జనరల్ ఆన్‌సేల్ రెండింటికీ టిక్కెట్లు హైదరాబాద్‌లోని అన్ని షోలకు అందుబాటులో ఉంటాయి.

# బతుకమ్మ, దసరాకు
# 6304 ప్రత్యేక బస్సులు

## బస్సుల కదలికల కోసం గమ్యం ట్రాకింగ్ యాప్
## టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్

ముందడుగు తెలంగాణ:



తెలంగాణ సద్దుల బతుకమ్మ, దసరా పండుగలకు ప్రయాణికులను క్షేమంగా సొంతూళ్లకు చేర్చేందుకు సహకరించాలని పోలీసు, రవాణా శాఖ అధికారులను టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ కోరారు. మహాలక్ష్మి పథకం అమలు కారణంగా గత ఏడాది దసరాతో పోలిస్తే ఈ సారి ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో గత ఏడాదితో పోలిస్తే అదనంగా 600 ప్రత్యేక బస్సులను నడపాలని నిర్ణయించినట్లుగా తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 6304 ప్రత్యేక బస్సులను నడపనున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 9వ తేదీ నుంచి 12వ తేదీ వరకు ఈ ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంటాయని అన్నారు.

ఐటీ కారిడార్ ఉద్యోగుల సౌకర్యార్థం గచ్చిబౌలి ఓఆర్ఆర్ మీదుగా విజయవాడ, బెంగళూరు, తదితర ప్రాంతాలకు బస్సులను నడిపేలా ప్లాన్ చేసినట్లు సజ్జనార్ తెలిపారు. ముఖ్యంగా జేబీఎస్ నుంచి 1602, ఎల్బీనగర్ నుంచి 1193, ఉప్పల్ నుంచి 585, ఆరాంఘర్ నుంచి 451 అదనపు బస్సులను నడుపుతున్నట్లు పేర్కొన్నారు. తిరుగు ప్రయాణం రద్దీ ఎక్కువగా ఉండే ఈ నెల 13, 14వ తేదీల్లోనూ ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. బతుకమ్మ, దసరా ప్రత్యేక సర్వీసుల్లో ముందస్తు రిజర్వేషన్‌ను సంస్థ అధికారిక వెబ్ సైట్ https://tgsrtcbus.in లో చేసుకోవాలని కోరారు. దసరా స్పెషల్ సర్వీసులకు సంబంధించి పూర్తి సమాచారం కోసం టీఎస్ఆర్టీసీ కాల్ సెంటర్ నంబర్లు 04069440000, 04023450033ను సంప్రదించాలని సూచించారు.

ప్రయాణికులు సమయాన్ని వృథా చేసుకోకుండా బస్సుల కదలికలను గుర్తించేందుకు గమ్యం ట్రాకింగ్ యాప్‌ను వినియోగించుకోవాలన్నారు. పండుగలకు రద్దీ ఎక్కువగా ఉందని వైట్ నంబర్ ప్లేట్ గల ప్రైవేట్ వాహనాల్లో ప్రయాణించి.. ఇబ్బందులు పడొద్దని ప్రజలకు సూచించారు.

# శబరిమల అయ్యప్ప ప్రసాదంలో కల్తీ..

## అరవణలో మోతాదుకు మించి క్రిమిసంహారకాలు..
## కలుషిత ప్రసాదాన్ని ఎరువుగా మార్చే ప్రయత్నం

ముందడుగు కేరళ:

తిరుమల తర్వాత వెంకటేశ్వరస్వామి ఆలయం తర్వాత అంతే గుర్తింపు పొందిన శబరిమల ఆలయం ప్రసాదంలో కూడా కల్తీ జరిగినట్టుగా సంచలన విషయం వెలుగులోకి వచ్చింది. శబరిమలలో ప్రసాదంగా ఇస్తున్న అరవణలో మోతాదుకు మించి క్రిమిసంహారకాలు కలిసినట్లు నిర్ధారించడంతో ఈ అరవణను వాడకూడదని నిర్ణయించుకున్నారు. ప్రస్తుతం 6.65 లక్షల కంటైనర్లలో ఉన్న ఈ అరవణ ప్రసాదాన్ని ఎరువుగా మార్చాలని నిర్ణయం తీసుకున్నారు. శబరిమల అయ్యప్ప దేవాలయంలో గత ఏడాదిగా ఈ ప్రసాదం నిల్వలో ఉంది. దీనిని వాడకుండా ప్రసాదం తయారీలో ఉపయోగించిన యాలకుల్లో అనుమతించిన మోతాదును మించి క్రిమిసంహారకాలు కలవడమే. భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా ఉండటానికి, ఈ కలుషితమైన ప్రసాదాన్ని శాస్త్రీయంగా పారబోసేందుకు టీడీబీ (ట్రావెంకోర్ దేవస్వం బోర్డు) టెండర్లను ఆహ్వానించింది. ఈ టెండర్‌ను ఇండియన్ సెంట్రిఫ్యూజ్ ఇంజనీరింగ్ సొల్యూషన్స్ (ఐసీఈఎస్) దక్కించుకుందని టీడీబీ చైర్మన్ ప్రశాంత్ తెలిపారు. వారు ఈ కలుషిత ప్రసాదాన్ని ఎరువుగా మార్చే ప్రక్రియను ప్రారంభిస్తారని, మొదట కేరళలోని కొట్టాయంలో ఉన్న గూడెంకి తీసుకెళ్లి, అక్కడ నుంచి హైదరాబాద్‌కి తీసుకెళ్లి ఎరువుగా మారుస్తారని తెలియజేశారు.






ముందడుగు
మంగళవారం, 08-10-2024, హైదరాబాద్

# భారత్ సరిహద్దుల్లో చైనా డ్రోన్లు

## గత వారం రోజులుగా డ్రోన్ల కదలికలు



**ముందడుగు హిమాచల్ ప్రదేశ్:**

భారత్‌చైనా సరిహద్దు హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రంలోని కిన్నూర్ జిల్లాలో ఇటీవల కనిపించిన డ్రోన్లు చైనాకు చెందినవిగా ప్రభుత్వం భావిస్తోంది. నిఘా, గూఢచర్యం కోసమే చైనా వీటిని ఉపయోగిస్తున్నట్లు ఆ రాష్ట్ర మంత్రి జగత్‌సింగ్ నేగీ అనుమానం వ్యక్తం చేశారు. సరిహద్దు వెంబడి ఉన్న షిప్కీ లా, రిషి డోగ్రీ గ్రామాల్లో డ్రోన్ల కదలికలు ఇటీవల ఎక్కువైనట్లు మంత్రి జగత్‌సింగ్ పేర్కొన్నారు. గత వారం రోజులుగా ఇటువంటి డ్రోన్లు గుర్తించామని స్థానికులు తన దృష్టికి తీసుకొచ్చినట్లు చెప్పారు. వాస్తవాధీన రేఖ వెంట రోడ్డు నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని, ఈ క్రమంలో నిఘా, గూఢచర్యాన్ని తోసిపుచ్చలేమన్నారు. వీటి కదలికలను పోలీసులతో పాటు సైన్యం కూడా గుర్తించిందన్నారు.

# స్కందమాత అలంకారం రూపంలో భ్రమరాంబ అమ్మవారు



**ముందడుగు శ్రీశైలం:**

ఈ నవరాత్రి మహోత్సవాలలో చేయబడుతున్న నవదుర్గ అలంకారాలలో భాగంగా శ్రీ అమ్మవారి ఉత్సవమూర్తిని స్కందమాత స్వరూపంలో అలంకరింపజేయడం జరుగుతుంది. నవదుర్గలలో ఐదవ రూపమైన ఈ దేవి చతుర్భుజాలను కలిగిఉండి, ఒకచేతిలో వృందుణ్ణి పట్టుకుని ఉండి, మిగిలిన వేతులలో విద్యలను అభయముద్రలను ధరించి ఉంటుంది. ఈమె ఒడిలో బాలుని రూపంలో స్కందుడు (కుమారస్వామి) కూర్చొని ఉంటాడు. స్కందదేవుని జనని కావడం వలన ఈ దుర్గాస్వరూపం స్కందమాతగా ప్రసిద్ధి చెందింది. ఈ స్కందమాతను ఉపాసించడం వల్ల స్కందదేవుని కూడా ఉపాసన చేసిన ఫలితం లభిస్తుందని వెబుతారు. ఈ దేవిని ఆరాధించడం వలన సకల కోర్కెలు నెరవేరడమే కాకుండా శాంతి సౌఖ్యాలు లభిస్తాయి.







## ముందడుగు సెల్ఫీ కాంటెస్ట్

# బతుకమ్మ చిత్రాలు...

ముందడుగు తెలంగాణ: ముందడుగు పొండేషన్, సేవ్ ద గర్ల్ చైల్డ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నేను- నా బతుకమ్మతో సెల్ఫీ కాంటెస్ట్ కార్యక్రమానికి రాష్ట్ర వ్యాప్తంగా వచ్చిన మహిళల బతుకమ్మ చిత్రాలు.. మీరు మీ బతుకమ్మతో సెల్ఫీ పంపాలనుకుంటే 9491114616 నంబర్ కు వాట్సప్ చేయగలరు. మీ ఫోటోను ముందడుగు పేపర్లో ప్రచరించడంతో పాటు ఎంపికైనా మొదటి ఐదుగురు విజేతలకు ప్రముఖ సంగీత దర్శకుడు ఆర్పీ పట్నాయక్, చంచల్ గూడ జైలు సూపరిండెంటెంట్ శివకుమార్ చే బహుమతులు అందిస్తామని నిర్వాహకులు తెలిపారు.
















ముందడుగు
మంగళవారం, 08-10-2024, హైదరాబాద్



# అమ్మ దాన్ని డీయాక్టివేట్ చేసింది

ముందడుగు, సినిమా:
'కంట్రోల్' సినిమా ప్రమోషన్స్‌లో బిజీబిజీగా గడుపుతున్నది బాలీవుడ్ భామ అనన్య పాండే. ఈ సందర్భంగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో నటిగా తన మనసులోని కోరికలను బయటపెట్టింది అనన్య. 'కెరీర్ ప్రారంభం నుంచి ఇప్పటివరకూ చాలా జానర్లలో నటించాను. కానీ రొమాంటిక్ సినిమాలు, హారర్ సినిమాలు, బయోపిక్‌లు ఇప్పటివరకూ చేయలేదు.

ఆ తరహా కథలు వస్తే మాత్రం వదులుకోను. అలాగే.. కరణ్‌జోహార్ 'రాకీ ఔర్ రాణికి ప్రేమ్ కహానీ' సినిమాలో ఓ చిన్న పాత్ర చేశాను. అలా కాకుండా ఆయన దర్శకత్వంలో పూర్తిస్థాయి హీరోయిన్‌గా నటించాలని ఉంది. బాలీవుడ్‌లో నాకిష్టమైన డైరెక్టర్ సంజయ్‌లీలా బన్సాలీ. ఆయన సినిమాలో ఛాన్స్ కోసం ఆత్రుతగా ఎదురుచూస్తున్నా. మరి ఈ కోరికలన్నీ ఎప్పటికి తీరతాయో చూడాలి. ప్రస్తుతానికైతే కెరీర్ పరంగా బిజీగా ఉన్నా.' అని చెప్పింది అనన్య. ఇంకా తన సోషల్ మీడియా అకౌంట్ గురించి కూడా మాట్లాడుతూ 'చిన్నప్పుడు ఫేస్‌బుక్ అకౌంట్ ఓపెన్ చేస్తే మా అమ్మ దాన్ని డీ యాక్టివేట్ చేసింది. 18ఏండ్లు నిండాక మళ్లీ సోషల్‌మీడియాలోకి వచ్చాను. సమయం దొరికినప్పుడు సోషల్ మీడియా ద్వారా అభిమానులతో అభిప్రాయాలు పంచుకుంటూ ఉంటా.' అని చెప్పింది.

# రామాయణ స్ఫూర్తితో సింగమ్ ఎగైన్



ముందడుగు, సినిమా:
బాలీవుడ్ కాప్ యాక్షన్ 'సింగమ్' ఫ్రాంఛైజీకి దేశ వ్యాప్తంగా మంచి ఫాలోయింగ్ ఉంది. ఈ సిరీస్ నుంచి వస్తున్న తాజా చిత్రం 'సింగమ్ ఎగైన్'. రోహిత్‌శెట్టి దర్శకత్వంలో అజయ్ దేవ్‌గణ్ హీరోగా నటించిన ఈ చిత్రంలో అక్షయ్‌కుమార్, రణ్‌వీర్‌సింగ్, టైగర్‌ష్రాఫ్, దీపికా పదుకోన్, కరీనాకపూర్ ప్రధాన పాత్రల్లో నటించారు. నవంబర్ 1న విడుదలకానుంది. సోమవారం ట్రైలర్‌ను రిలీజ్ చేశారు. భారీ ఛేజింగ్, యాక్షన్ హంగులతో ట్రైలర్ ఆద్యంతం రోమాంచితంగా సాగింది. ఈ యాక్షన్ ప్యాక్ట్ ఎంటర్‌టైనర్‌లో అజయ్‌దేవ్‌గణ్ పోలీసాఫీసర్ బాజీరావ్ సింగమ్‌గా పవర్‌ఫుల్ పాత్రలో కనిపించారు. అర్జున్ కపూర్ ప్రతినాయకుడు డేంజర్ లంకగా కనిపించారు. రామాయణం స్ఫూర్తితో ఈ ఫ్రాంఛైజీలోని రణ్‌వీర్‌సింగ్, టైగర్ ష్రాఫ్, అక్షయ్ కుమార్ పాత్రలను డిజైన్ చేసిన విధానం ఆకట్టుకుంది. లేడీ సింగమ్ పాత్రలో దీపికా పదుకోన్ కనిపించింది. ఇప్పటికే ఈ సినిమాపై దేశవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొని ఉన్నాయి. బాక్సాఫీస్ వద్ద సంచలనాలు సృష్టించడం ఖాయమని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

# పొట్టేల్ నేపథ్యంలో..

ముందడుగు, సినిమా:
యువచంద్రకృష్ణ, అనన్య నాగళ్ల లీడ్‌రోల్స్ చేస్తున్న చిత్రం 'పొట్టేల్'. సాహిత్ మోత్ఖూరి దర్శకుడు. నిశాంక్‌రెడ్డి కుడితి, సురేష్‌కుమార్ సడిగె నిర్మాతలు. ఈ నెల 25న ప్రపంచవ్యాప్తంగా ఈ చిత్రం థియేటర్లలో విడుదల కానుంది. ఈ విషయాన్ని సోమవారం ఓ ప్రకటన ద్వారా మేకర్స్ తెలిపారు. ఈ సందర్భంగా రిలీజ్‌డేట్ పోస్టర్‌ని కూడా విడుదల చేశారు. ఈ పోస్టర్‌లో యువచంద్రకృష్ణ, అనన్య నాగళ్ల, వారితోపాటు ఓ పాప ఉన్నారు. మరో పార్ట్‌లో హీరోని గ్రామస్తులు వెంబడిస్తున్నట్టు కనిపిస్తున్నది. మొత్తంగా కథలోని ఉద్వేగాన్ని పోస్టర్ ఆవిష్కరించిందని చెప్పొచ్చు. అజయ్, ప్రియాంకశర్మ, తనస్వి చౌదరి, నోయల్‌సీన్, ఛత్రపతి శేఖర్, శ్రీకాంత్ అయ్యంగార్, జీవన్, రియాజ్, విక్రమ్ తదితరులు ఇతర పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: మోనిష్ భూపతిరాజు, సంగీతం: శేఖర్‌చంద్ర, నిర్మాణం: నిసా ఎంటైర్టైన్మెంట్స్, ప్రజ్ఞ సన్నిధి క్రియేషన్స్.

